# శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రారావు.

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామంలో శివాజీ విగ్రహాన్ని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ దేశంలో హిందూ సామ్రాజ్య స్థాపన కోసం తిరిగిలేని కృషి శివాజీ మహారాజ్ చేశారని కొనియాడారు. శివాజీ విగ్రహాలను ప్రతి గ్రామాలలో, పట్టణాలలో ప్రతిష్టించి ఆయన చరిత్రను యువకులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు అర్జున్ కుమార్ గౌడ్, ఎల్. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు బి. రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు విష్ణు పంతులు వాసుదేవ్ కన్నా, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి బయన్న, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కృష్ణారెడ్డి, గోపు లారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గాజుల గూడ నర్సింలు,సామయ్య,శివాజీయూత్సభ్యులు,గ్రామస్తులుపాల్గొన్నారు.





# చందిప్ప బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పోటెత్తిన భక్తులు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి శ్రావణమాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటల నుంచి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. స్వామివారి దర్శనానికి భక్తులకు సుమారు రెండు గంటల సమయం పట్టింది. ఏడుగురు దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమంగా నీటి దందా

**- గాజులరామారం సర్వేనెంబర్ 345 ప్రభుత్వ భూమిలో**
**- దర్జాగా పాగా సంవత్సరాలుగా భూగర్భ జలాల దోపిడీ**
**- చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు**

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా దర్జాగా భూగర్భ జలాలను దోచుకుంటూ దందా చేస్తున్నారు కొందరు వ్యక్తులు. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వేనెంబర్ 345 ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ నీటి వ్యాపారం నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ విషయంపై కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

**- డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణం వెనకాలే..**
గాజులరామారం కైసర్ నగర్ సర్వే నెంబరు 345 లో 9 ఎకరాల ఏడు గంటల ప్రభుత్వ భూమి ఉన్నది. ఇందులో నాలుగున్నర ఎకరాల వరకు విస్తీర్ణంలో డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలను నిర్మించింది ప్రభుత్వం. మిగిలిన మరికొంత భూమిలో రోడ్డు, స్మశాన వాటిక తదితర వాటికి పోగా ఇంకా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నది. ప్రస్తుతం ఇందులోనే ఓ వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా



బోరుబావులను ఏర్పాటు చేసి నీటి దందాను యదేచ్ఛగా చేస్తున్నారు. బోరు బావులు ఇతర తాత్కాలిక కట్టడాలు మొత్తం కలిపి సుమారు 7,000 గజాలకు పైగా భూమి కబ్జాలో ఉన్నది.

**- ప్రభుత్వ భూమికి ఆనుకొని ఉన్న..**
సర్వేనెంబర్ 345 లో 9 ఎకరాల ఏడు గుంటల ప్రభుత్వ భూమి దీనికి ఆనుకొని సర్వేనెంబర్ 342 లో 378.22 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఈ రెండిటికి అనుకొని ప్రైవేటు పట్టా భూమి అయిన సర్వేనెంబర్ 344 లో 15 ఎకరాల 27 గుంటల భూమి ఉన్నది. డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణానికి వెనకవైపు ఉన్న ప్రభుత్వ భూమికి ఆనుకొని ఈ సర్వే నెంబర్ 344 ప్రైవేటు పట్టా భూమి ఉన్నది. దీనిని అలుసుగా తీసుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 345లో అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా రెండు మూడు బోరు బావులను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను దోచేస్తున్నారని ఫిర్యాదు చేశారు అక్కడివారు.

**- బహిరంగ జలదోపిడి చేస్తున్న**
ఇక ఇక్కడ ప్రభుత్వ భూమిలో బహిరంగంగానే జలదోపిడి చేస్తున్న స్థానికంగా ఉన్న రెవెన్యూ అధికారుల దృష్టిలో లేకుండా ఉన్నదా అనేది ఒక ప్రశ్న. రోజుకు పదుల సంఖ్యలో ట్యాంకర్లను నింపుతూ అధిక రేటుకు విక్రయిస్తూ అక్రమంగా అర్జిస్తున్న తీరు సంబంధిత అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అనే కోణంలో కూడా ఆరోపణలు ఉన్నాయి. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి సర్వేనెంబర్ 345 లో అక్రమంలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించి అక్కడ జరుగుతున్న జలదోపిడి

# చిన్న శంకర్ పల్లి లో ఉన్న రాజరాజేశ్వరి దేవాలయంలో పూజలు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్ పల్లి లో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులు పూజలు చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు శివలింగానికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు మధ్యాహ్నం గ్రామానికి చెందిన బద్దం సత్తి రెడ్డి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మాడుపతి దావరాజు మాట్లాడుతూ ఇక్కడి దేవాలయంలో శివలింగానికి పూజలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని చెప్పారు. అమ్మవార్లు చాలా మహిమలు గల వారిని తెలిపారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్ద, భక్తులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో కుక్కలతో ప్రజలు భయం భయం

**- బాబోయ్ కుక్కలు పట్టించుకోని మునిసిపల్ అధికారులు**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ని పలు కాలనీలలో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలపై వస్తున్న వారికి ఎదురుగా పైకి ఎగబాకుతుండడంతో వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి రోడ్డు వెంబడి , మరియు వివేకానంద నగర్ కాలనీ తదితర కాలనీలలో కుక్కలు ఎక్కువగా ఉండడంతో పిల్లల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీలలోని రహదారులు వెంబడి కూడా అక్కడక్కడ చెట్టకుప్పలు పేరుకుపోవడంతో పాటు చికెన్ మటన్ దుకాణాలు అధికంగా ఉండడంతో కుక్కల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. కాలనీలలో చిన్నపిల్లలు బయటకు తిరగాలంటే తల్లిదండ్రులు ఎక్కడ తమ పిల్లల్ని కాటేస్తాయో అనే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక ఇంట్లో కింది అంతస్తులు కుక్క ఈనడం తో భయంతోస్తుల వారిని ఎవరిని కిందికి రానివ్వ కుండా కింద ఉన్న వారిని పైకి వెళ్లకుండా బౌ బౌ అంటూ భయపెట్టడంతో వారం రోజులపాటు ఆ ఇంట్లో అద్దెకు



ఉండేవారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు ఈరోజు రేపు అంటూ వారం రోజులపాటు కాలం గడిపారని అప్పట్లో ఆరోపణలు వెలువేత్తాయి. ఇప్పటికైనా సమస్య మున్సిపల్ అధికారులు శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో కుక్కల బారి నుండి కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ... కుక్కలు వాహనాలకు ఎదురుగా రావడంతో ఇబ్బంది.. వెంకటేశం వివేకానంద నగర్ కాలనీ మేము ఉండే కాలనీలో కుక్కల సంఖ్య విపరీతంగా ఉంది. అక్కడే ఓ పాఠశాల ఉండడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మా ఇళ్ళ నుంచి మార్కెట్కు గాని బయట గాని వాహనాలపై వెళుంటే ఎదురుగా వచ్చి మొరుగుతున్నాయని, కొందరు వాహనాలపై నుంచి కిందపడి గాయాలు కూడా అయ్యాయని తెలిపారు. మా ఒక్క కాలనీ కాకుండా ప్రధాన రహదారి వెంబడి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే ఎక్కడి నుంచి కుక్కలు వచ్చి తమపై దాడి చేస్తాయన్ననే భయాందోళన వ్యక్తం అవుతుంది. మునిసిపల్ అధికారులు కుక్కల బారి నుంచి ప్రమాదాలు జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలి. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో కుక్కలతో ప్రజలు భయపడుతున్న దృశ్యం

# చేవెళ్ల మండల బీసీ సంక్షేమ సంఘం కొత్త కమిటీ ఏర్పాటు

**- చేవెళ్ల మండల బీసీ సంక్షేమ అధ్యక్షులుగా శేఖర్ గౌడ్ ఎన్నిక.**
**- చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీ వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్నిక**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చేవెళ్ల మండలం కమెట్ట గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఇద్దరికీ నియామక పత్రాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి స్థానంలో బీసీ నాయకులకు ప్రాధాన్యత ఉండాలని చెప్పారు. బీసీల హక్కుల కోసం, 24 శాతం రిజర్వేషన్ సాధన కోసం బీసీలందరూ ఏకతాటిపై కి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులుగా ఎంపికైన శేఖర్ గౌడ్ మాట్లాడుతూ విశ్వాసముంచి పదవులు ఇచ్చినందుకు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యకు, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె వెంకటేష్ ముదిరాజ్, శంకర్ పల్లి, చేవెళ్ల మండలాల నాయకులు పాల్గొన్నారు.

# బి. కే. వి పాణి పూరి చాట్ బండర్ ను ప్రారంభించిన పుప్పాల భాస్కర్,పోలే శ్రీకాంత్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల ఆర్టీసీ బస్ డిపో వద్ద యుగంధర్, ప్రశాంత్ మరియు వారి మిత్ర బృందం ఏర్పాటు చేసినటువంటి బి. కే. వి పాణి పూరి చాట్ బండార్ ను ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మరియు సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో చికిలే మధు బాబు, రవికుమార్, డేవిడ్, శివ కుమార్ , అక్బర్ , చెందు, బాబ్లు, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు




# నంది కంది గ్రామంలో మహా సంపర్గ్ అభియాన్ తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే కార్యక్రమంలో





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం అసెంబ్లీ కంది మండలం ఇన్చార్జిగా తోట చంద్రశేఖర్ నియమించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా మామిడిపల్లి గ్రామానికి ఇంటింటికి బిజెపి కేంద్ర ప్రభుత్వం చేసిన తెలంగాణలో మార్పు లేదు బతుకులు మారలేదు కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందు దొందే అవినీతి కంచుకోట కాంగ్రెస్ అవినీతి కంచుకోట టిఆర్ఎస్ కాంగ్రెస్ ది కుటుంబ పాలన టిఆర్ఎస్ కుటుంబ పాలన ఢిల్లీ నుండి సాగుతుంది కాంగ్రెస్ పాలన ఫామ్ హౌస్ నుంచి సాగుతుంది టిఆర్ఎస్ పాలనఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గిరిధర్ బీజేవైఎం బిజెపి కార్యకర్తలు మరియు ముఖ్య అతిధులు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఇన్చార్జి తోట చంద్రశేఖర్ పటేల్ పాల్గొనడం జరిగింది

